క్లుప్తంగా

పీహెచ్‌సీ అభివృద్ధికి కృషి



పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎంపీపీ ప్రమీల, సభ్యులు

గుర్ల: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎంపీపీ పొట్నూరు ప్రమీల తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. పీహెచ్‌సీలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. వైద్యాధికారులు షర్మిల, చెన్నయ్య, ఎంపీడీఓ కల్యాణి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా బడ్జెట్ ఆమోదం



బడ్జెట్‌పై ప్రసంగిస్తున్న ఎంపీపీ ప్రమీల

గుర్ల: 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల సాధారణ బడ్జెట్‌ను ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పొట్నూరు ప్రమీల అధ్యక్షతన శనివారం మండల సాధారణ బడ్జెట్ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ వివరాలను ఎంపీటీసీ సభ్యులకు మండల పరిషత్ సిబ్బంది చదివి వినిపించారు. ఎంపీపీ ప్రమీల మాట్లాడుతూ రూ.9 కోట్లతో బడ్జెట్‌కు ఆమోదం తెలిపామని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీఓ కల్యాణి, జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు తోట తిరుపతి రావు, అంబల్ల లక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక



సిద్ధార్థను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్

చీపురుపల్లి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు స్థానిక శ్రీనివాస జూనియర్ కళాశాల విద్యార్థి వైగాల సిద్ధార్థ ఎంపికయ్యాడు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ క్రీడా మైదానంలో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో సిద్ధార్థ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హతసాధించాడు. ఈనెల 10,11,12 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో సిద్ధార్థ జిల్లా తరఫున ఆడనున్నాడు. విద్యార్థిని ఆ కళాశాల కరస్పాండెంట్ మూర్తి, ప్రిన్సిపాల్ ప్రసాద్, పీఈటీ కె.కిరణ్ అభినందించారు.

ఉచితంగా కార్పొరేట్ వైద్యం



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న వైస్ ఎంపీపీ రమేష్

దత్తిరాజేరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ప్రజలకు గ్రామాల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా అందిస్తున్నామని వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్ అన్నారు. వి.కృష్ణాపురంలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్యసురక్ష మెడికల్ క్యాంపును శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం అవసరమైన వారిక ఉచితంగా మందులు, వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా నేత్ర శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. సర్పంచ్ ఎర్రయ్యమ్మ, ఉప సర్పంచ్ తిరుపతి పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి



అవినీతి నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేస్తున్న సుస్థిర వ్యవసాయకేంద్రం సిబ్బంది, రైతులు

వేపాడ: అవినీతి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సుస్థిర వ్యవసాయ కేంద్రం రీజినల్ కో–ఆర్డినేటర్ వెంకటరావు, సీఆర్‌జెడ్‌బీఎన్‌ఎఫ్ మండల యాంకర్ వసంత అన్నారు. బొద్దాం సుస్థిర వ్యవసాయ కేంద్రంలో విజిలెన్స్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక, రాజకీయ, సామాజిక పురోగతికి అవినీతే ప్రధాన అవరోధమని, దీన్ని నిర్మూలించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. అనంతరం సిబ్బంది, రైతులతో అవినీతి నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని ప్రతిజ్ఞ చేయించారు. సుస్థిర వ్యవసాయ కేంద్రం సిబ్బంది, ఏసీఎస్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక సాధికార సంబరం

- కోటలో సామాజిక సాధికార యాత్రకు అపూర్వ స్పందన
- మంత్రులు, నాయకులకు ఘనస్వాగతం
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



బస్సు యాత్రకు స్వాగతం పలుకుతున్న అభిమానులు



శృంగవరపుకోట రోడ్డులో ప్రజాప్రతినిధులు, నాయకులకు మహిళల అభివాదం

శృంగవరపుకోట: 'కోట'లో పండగ శోభ కొట్టొచ్చింది... సామాజిక సాధికారత వెల్లివిరిసింది. బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన సామాజిక విప్లవాన్ని వినిపించేందుకు ఎస్. కోటలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికారత బస్సుయాత్రకు అపూర్వ స్పందన లభించింది. పట్టణంలోని దేవీ జంక్షన్‌లో స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు సారథ్యంలో సాయంత్రం నిర్వహించిన బహిరంగ సభకు జనం పోటెత్తారు. జామి మండలం అలమండ గ్రామంలో మధ్యాహ్నం 12గంటలకు మంత్రులు, వైఎస్సార్‌సీపీ నేతలు యాత్ర ప్రారంభించారు. అలమండ గ్రామానికి వచ్చిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులకు మహిళలు ఘన స్వాగతం పలికారు. దారికి ఇరువైపులా నిల్చుని మహిళలు పూలుజల్లి, జయహో జగనన్న అంటూ నినదించారు. తమ గ్రామంలోని జగనన్న కాలనీకి నాయకులను స్వాగతించారు. అలాగే అలమండ సచివాలయాన్ని సందర్శించారు.

ఒక్కటిగా వచ్చిన నేతలు

సామాజిక సాధికారత బస్సు యాత్రకు వివిధ సామాజిక వర్గాలకు చెందిన నేతలు అంతా ఒక్కటిగా తరలి వచ్చారు. వెల్లువలా వచ్చిన నేతలను చూసి పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు మురిసిపోయారు. నేతలంతా ఒక్క సంఘీభావంతో వైఎస్సార్‌సీపీలో సాధికారతను ఎలుగెత్తిచాటారు.

అయిదు మండలాల మీదుగా సాగిన యాత్ర

సామాజిక సాధికారయాత్ర జామి మండలంలోని అలమండ, కొత్తవలస మండలంలోని చినరావుపల్లి, కంటకాపల్లి, చింతలదిమ్మ, కొత్తవలస, తుమ్మికాపల్లి, నిమ్మలపాలెం, అప్పన్నపాలెం, గాంధీనగర్, లక్కవరపుకోట మండలంలోని భీమాళి, గంగుబూడి, మల్లివీడు, గోల్డ్‌స్టార్ జంక్షన్, జమ్మాదేవిపేట, సంతపేట, లక్కవరపుకోట, సోంపురం, సీతారాంపురం, వేపాడ మండలంలోని పాటూరు, బొద్దాం, కొత్తబొద్దాం, శృంగవరపుకోట మండలంలో వెంకటరమణపేట, కొత్తూరు తదితర 25 గ్రామాల మీదుగా సాగింది.

హోరెత్తిన జగన్నినాదం

సామాజిక సాధికారత యాత్ర ఆశాంతం 'జయహో జగన్...జైజగనన్న' నినాదాలు హోరెత్తాయి. అయిదు మండలాల నుంచి వచ్చిన యువత, మహిళలు, వృద్ధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎస్‌కోట దేవీ జంక్షన్ కిటకిటలాడింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఎస్.కోటవైపు బారులు తీరారు. నాయకులు మాట్లాడుతున్న సమయంలో యువకులు 'అన్న వస్తున్నాడని చెప్పండి' అంటూ అరుపులు, కేకలు వేస్తూ ఈలలతో హోరెత్తించారు. బస్సు యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన తప్పెటగుళ్లు, కోలాటాలు, తీన్‌మార్ బృందాలు, చిరతలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బొత్సఅప్పలనరసయ్య, కంబాల జోగులు, అలజంగి జోగారావు, ఎమ్మెల్సీ లు కుంబా రవిబాబు, ఇందుకూరి రఘురాజు, పెను మత్స సురేష్‌బాబు, జీసీసీ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి, డీసీసీబీ చైర్మన్ వి.చినరామునాయుడు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు తైనాల విజయ్‌కుమార్, కొత్తవలస ఏఎంసీ చైర్‌పర్సన్ ఎం.కస్తూరి, అయిదు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, పలువురు సర్పంచ్‌లు, సచివాలయాల కన్వీనర్లు, నాయకులు, గృహసారథులు హాజరయ్యారు.



అలమండలో మహిళల కోలాటం



అలమండ సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి బొత్ససత్యనారాయణ, వై.వి.సుబ్బారెడ్డి, తదితరులు



బస్సులో ఎమ్మెల్సీ సురేష్‌బాబు, ఇన్‌చార్జి మంత్రి ముత్యాలనాయుడు, ఎమ్మెల్సీ రఘురాజు



అలమండ సచివాలయానికి గతంలో వచ్చిన ప్రజామిత్ర అవార్డును మంత్రులు, ప్రజాప్రతినిధులకు చూపిస్తున్న సచివాలయ సిబ్బంది

జగనన్న కాలనీ సందర్శన



జగనన్న కాలనీలో లబ్ధిదారు బూది స్వాతి ఇంటిని ప్రారంభిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ



జగనన్న కాలనీ లబ్ధిదారులతో మంత్రి బొత్స, వై.వి.సుబ్బారెడ్డి తదితరుల ముఖాముఖి

జామి/లక్కవరపుకోట: సామాజిక సాధికార బస్సుయాత్రలో భాగంగా జామి మండలంలోని అలమండ గ్రామంలోని జగనన్న కాలనీని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం సందర్శించారు. కాలనీలో లబ్ధిదారు బూది స్వాతి ఇంటిని రాష్ట్ర విద్యా శాఖామంత్రి బొత్స సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు,ఎమ్మెల్యే కె. శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం కాలనీలో గృహలబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను మంత్రి బొత్స అడిగారు. కాల నీలో రోడ్లు వేయాలని లబ్ధిదారులు కోరడం తో మంత్రి బొత్స సానుకూలంగా స్పందించి త్వరలో రోడ్లు వేయిస్తామంటూ హామీ ఇచ్చారు. కాలనీని మోడల్ కాలనీగా తీర్చి దిద్దుతామన్నారు. ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మాణాలకు సాయం చేసిన జగన్ అన్నకు రుణ పడి ఉంటామని లబ్ధిదారులు చెప్పారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి జెడ్పీ నిధులు కేటాయిస్తామని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చెప్పారు. అనంతరం సమీ పంలోని గ్రామసచివాలయాన్ని సందర్శించారు. ప్రజల కు అందిస్తున్న సేవలు, ప్రగతిని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో వెల్ఫేర్‌అసిస్టెంట్, అగ్రికల్చరల్ అసి స్టెంట్, కార్యదర్శులు ముగ్గురూ ప్రభుత్వానికి కళ్లు, ముక్కు, చెవులు లాంటి వాళ్లన్నారు. మండలంలో చెరకు విస్తీర్ణంపై ఆరా తీశారు. చెరకు పంట స్థానంలో రైతులు ఏం పండిస్తున్నారో వివరాలు అందించాలని సచివాలయ సిబ్బందికి మంత్రి సూచించారు.

తప్పులు లేని ఓటరు జాబితా సిద్ధం చేయండి

- బీఎల్‌ఓలకు కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం



బొండపల్లి: గొట్లాంలో హైస్కూల్‌లో ఓటర్ల నమోదు శిబిరం వద్ద బీఎల్‌ఓలకు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



మెంటాడ(గజపతినగరంరూరల్): పాతబగ్గాం పోలింగ్ కేంద్రం వద్ద నిర్వహించిన శిబిరాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అరుణకుమారి

బొండపల్లి: తప్పులు లేని కచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు అంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.నాగలక్ష్మి బీఎల్‌ఓలను ఆదేశించారు. మండలంలోని గొట్లాం ఉన్నత పాఠశాల వద్ద శనివారం ఏర్పాటు చేసిన ఓటు హక్కున మోదు, మార్పులకు సంబంధించిన ప్రత్యేక శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితాల్లో ఎలాంటి తప్పులుదొర్లినా పూర్తి బాధ్యత బీఎల్‌ఓలదే నని చెప్పారు. ప్రతీ ఓటరు వివరాలను నిశితంగా పరిశీలించి కచ్చితమైన జాబితాను తయారు చేయాలని సూచించారు. అలాగే వందేళ్లు పైబడిన ఓటర్లు ఎవరైనా గ్రామంలో ఉన్నారా అని బీఎల్‌ఓలను ఆరా తీశారు. ఓటరు జాబితాల్లో పేర్లు ఉండి ఫొటోలు లేని వారు ఉంటే వారి ఫొటోలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. పాఠశాల లో ఆరుబయట విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తుండడాన్ని కలెక్టర్ గమ నించారు. ఎందుకు ఆరుబయట తరగతులు నిర్వహిస్తున్నారని హెచ్‌ఎంను కలెక్టర్ ప్రశ్నించారు. 9,10వ తరగతుల విద్యార్థులకు సాయంత్రం పూట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గజపతినగరం ఈఆర్‌ఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ ఆర్.శంకరరావు,సీనియర్ సహాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శిబిరాల సందర్శన

మెంటాడ(గజపతినగరం రూరల్): గజపతినగరం మండలంలోని కాలంరాజుపేట, పిడిశీల, పాత బగ్గాం, పి.ఎస్.ఆర్.పురం తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు నమోదు, మార్పులకు సంబంధించి శనివారం నిర్వహించిన ప్రత్యేక శిబిరాలను తహసీల్దార్ అరుణకుమారి శనివారం సందర్శించారు.బీఎల్‌ఓలతో మాట్లాడుతూ పక్కాగా, పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారు చేయాలని చెప్పారు. మార్పులు, చేర్పులకు సంబంధించి వచ్చిన అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు.

ఉపాధిపనుల ఆడిట్‌పై గ్రామసభలు



గ్రామసభలో మాట్లాడుతున్న డీఆర్పీ శ్రీను

మెరకముడిదాం: మండలంలోని అన్ని గ్రామాల్లో 2022–2023 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి పనులను సోషల్ ఆడిట్ బృందం పరిశీలిస్తోంది. అందులో భాగంగానే ఉత్తరావల్లిలో సోషల్‌ఆడిట్ సిబ్బంది శనివారం పనులను పరిశీలించి, అనంతరం గ్రామసభ నిర్వహించారు.డీఆర్పీ శ్రీను మాట్లాడుతూ గ్రామంలో రూ.1.02 కోట్లతో చేపట్టిన 134 పనులను పరిశీలించామని తెలిపారు. కొన్ని పనులకు సంబంధించి వేతనదారుల మస్టర్ల సీట్లలో వేలిముద్రలు, సంతకాలు సరిగా లేవని, అలాగే మస్టర్ల దిద్దుబాటులు గుర్తించామని తెలిపారు.ఉత్తరావల్లి నుంచి గొల్లవెంకయ్యపేకు వెళ్లే రోడ్డుకు ఇరువైపులా 400 మొక్కలు నాటినట్లు రికార్డుల్లో ఉందని, తమ పరిశీలనలో 350 మొక్కలు మాత్రమే బతికి ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. ఏపీఓ ఎస్.పెదఅప్పలనాయుడు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ కొత్తగా విధుల్లో చేరడం వల్ల మస్టర్లలో దిద్దుబాట్లు వచ్చాయని, అలాగే చనిపోయిన 50 మొక్కల స్థానంలో మళ్లీ మొక్కలు నాటుతామని తెలిపారు. వైస్ ఎంపీపీ తలచుట్ల హరిబాబు,సర్పంచ్ కిలారి విజయ, ఎంపీటీసీ తలచుట్ల రత్నమాల, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 15 నుంచి క్రీడాపోటీలు

దత్తిరాజేరు: డిసెంబర్ 15వ తేదీ నుంచి గ్రామీణస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ ఎం.వెంకటరావు తెలిపారు. స్థానిక ఎమ్మార్సీలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యా యులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల వారీగా ప్రభుత్వం క్రీడా పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో మైదానాలను చదునుచేసి సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైన క్రీడాపరికరాల జాబితా కూడా అందజేయాలని కోరారు.

గృహనిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి



గంట్యాడ: అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ హైమావతి



బొండపల్లి: బొండపల్లిలో ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి దుర్గా ప్రసాద్

గంట్యాడ: మండలంలో జగనన్న కాలనీలతో పాటు సొంత స్థలాల్లో ఇళ్ల నిర్మణాలను త్వరగా పూర్తి చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని ఎంపీపీ పీరుబండి హైమావతి అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధి కారి జి.ఉమాపరమేశ్వరి అధ్యక్షతన గృహనిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులపై శనివారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పునాదిస్థాయిలో నిలిచిన ఇళ్లపై ప్ర త్యేక దృష్టి సారించాలని తెలిపారు. నిర్మాణాలు పూర్తిచేసిన వారి కి బిల్లులు అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. బిల్లు లు అప్‌లోడ్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారు లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజాప్రతి నిధుల సహకారంతో 2023–24 ఆర్థిక సంవత్సరం లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించాలని సూచించారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరు బండి జైహింద్‌కుమార్, ఎంపీడీఓ పి.భవాని, తహసీల్దార్ నీలకంటేశ్వరెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధంకండి

బొండపల్లి: జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని లబ్ధిదారులకు మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె.దుర్గాప్ర సాద్ సూచించారు. హౌసింగ్‌డేను పురస్కరించుకుని బొండపలిలోని జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోందని, పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఎంపీడీఓ వై.వి.రాజేంద్ర ప్రసాద్, సర్పంచ్ బొండపల్లి ఈశ్వరరావు, హౌసింగ్ ఏఈఈ బి.వి.రమణమూర్తిరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయండి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎంపీపీ చలంనాయుడు

బొండపల్లి: గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు అధికారులను ఆదేశించారు. స్థా నిక మండల పరి షత్ సమావేశ మందిరంలో శనివారం మండల అధికారులు, సచివాలయ కార్య దర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని చెప్పారు. అలాగే 'గడప గడపకు మన ప్రభుత్వం' నిధులతో చేపట్టాల్సిన పనులను ప్రారంభించాలని సూచించారు. గ్రామాల్లో ఉపాధి నిధులతో చేయాల్సిన అభివృద్ధి పనులపై నివేదికలు తయా రు చేసి ఉన్నతాధికారులకు సమర్పించాలని ఆదేశించారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, మండల ప్రత్యేక అధికారి ఎస్.వి.కె.దుర్గాప్రసాద్, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కన్వర్జెన్సీ సమావేశం

వేపాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి పి.ఎస్.వి.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా అభివృద్ధి పనుల ప్రగతి పై ప్రత్యేక అధికారి సమీక్షించారు. 'జగనన్నకు చెబుదాం'లో అందిన అర్జీలకు పరిష్కారం చూపాలని, నాడు–నేడు పనులు, గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రతపై దృష్టిపెట్టాలన్నారు. తహసీల్దార్ ప్రసన్నకుమార్, ఈఓపీఆర్డీ ఉమ తదితరులు పాల్గొన్నారు.

10న పేరిపిలో మెగా పశువైద్య శిబిరం

చీపురుపల్లి: మండలంలోని పేరిపి గ్రామంలో ఈనెల 10న జగనన్న పశుఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మెగాపశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఆర్.శారద శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అనారోగ్యంతో ఉన్న పశువులకు, గర్భ సంబంధిత వ్యాధులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పశువులకు ఈశిబిరంలో చికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు.అలాగే పశువులకు రక్త పరీక్షలు చేయిస్తామని తెలిపారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న పశు పోషకులు అంతా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లోకాయుక్త ఫిర్యాదుపై విచారణ



పొలాలను పరిశీలిస్తున్న ఆర్డీఓ ఆదిమూలం సాయిశ్రీ

మెంటాడ(గజపతినగరం రూరల్): మండలంలోని కొణిశ గ్రామానికి చెందిన మాసారపు శివాజీ తనపొలానికి అదే గ్రామానికి చెందిన అవుగుడ్డి చిన్నమ్మ కాలువ ద్వారా సాగునీరు రానీయకుండా అడ్డుతగులుతున్నారని లోకాయుక్తలో ఇటీవల ఫిర్యాదు చే శారు. ఈమేరకు విజయనగరం ఆర్డీఓ ఆదిమూలం సాయిశ్రీ శనివారం విచారణ చేశారు. ఫిర్యాదుదారుడితో పాటు ఆయన ఆరోపించిన వ్యక్తికి సంబంధించిన పొలాలను పరిశీలించారు. ఇరువర్గాల స్టేట్మెంట్‌ను రికార్డు చేసుకున్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ అరుణకుమారి ఉన్నారు.